# సెషన్ - 5

# సామర్థ్యాల వారీగా భారత్వం

# సామర్థ్యాల వారీగా భారత్వం

- ఒక్కొక్క పేపర్‌కు ప్రశ్నాపత్రాన్ని 40 మార్కులకు రూపొందిస్తారు.
  - ➢ విషయావగాహన - 16 మార్కులు.
  - ➢ చదివి వ్యాఖ్యానించడం - 04 మార్కులు
  - ➢ సమాచార నైపుణ్యాలు - 06 మార్కులు
  - ➢ సమకాలీన అంశాలపై ప్రతిస్పందన- 04 మార్కులు
  - ➢ పట నైపుణ్యాలు - 06 మార్కులు
  - ➢ ప్రశంస/ సున్నితత్వం - 04 మార్కులు

# ప్రశ్నల రకం - భారత్వం

## సాంఘిక శాస్త్రం

| ప్రశ్నల రకం | ప్రశ్నల సంఖ్య | ఒక్కో ప్రశ్నకు మార్కులు | మొత్తం మార్కులు |
|---|---|---|---|
| వ్యాసరూప | 4 | 4 | 16 |
| లఘు సమాధాన | 6 | 2 | 12 |
| అతి లఘు సమాధాన | 7 | 1 | 7 |
| లక్ష్యాత్మక | 10 | 1/2 | 5 |

- 4 మార్కుల ప్రశ్నలలో మాత్రమే ఇంటర్నల్ ఛాయిస్ ఉంటుంది.
- వ్యాసరూప ప్రశ్నలలో ఇంటర్నల్ ఛాయిస్ ఇచ్చేటప్పుడు ఒకే విద్యా ప్రమాణం కింద రెండు ప్రశ్నలు ఇవ్వాలి. ఇవి ఓపెన్ ఎండెడ్‌గా ఉండాలి.
- పాఠ్యపుస్తకంలోని ప్రశ్నలు యథాతథంగా ఇవ్వరాదు. ఒకసారి ఇచ్చిన ప్రశ్నను తిరిగి అదేవిధంగా ఇవ్వరాదు.

- విద్యా ప్రమాణాల భారత్వం ఆధారంగా ప్రశ్నలు ఉండాలి.
- విషయావగాహనకు చెందిన ప్రశ్నలు ప్రధానంగా చర్చించండి, వివరించండి, కారణాలు చెప్పండి, ఫలితాలు రాయండి, మీ అభిప్రాయం చెప్పండి, వ్యాఖ్యానించండి, వర్గీకరించండి, బేధాలు, పోలికలు చెప్పండి వంటి పదాలతో ప్రశ్నలు ఇవ్వాలి.

- ‘ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి వ్యాఖ్యానించండి’ అనే ప్రమాణానికి సంబంధించి పాఠ్యాంశంలోని ఒక అర్థవంతమైన పేరాను ఇచ్చి వ్యాఖ్యానించమనాలి లేదా ఆ పేరాలోని ముఖ్యాంశాలను అర్థం చేసుకొని సొంతంగా రాయమనాలి.
- ‘సమాచార నైపుణ్యాలు’ ప్రమాణం కింద ఒక గ్రాఫ్/ పట్టిక/ దత్తాంశం ఇచ్చి దాని కింద నాలుగు ప్రశ్నలు ఇవ్వాలి.

- ‘పట నైపుణ్యాలు’లో భాగంగా పటం ఇచ్చి, దాని ఆధారంగా కొన్ని ప్రశ్నలను అడగడం, పటంలో కొన్ని అంశాలను గుర్తించమనడం, పటాన్ని గీయమనడం వంటి అంశాలు ఇవ్వవచ్చు.
- సమకాలీన అంశాలపై ప్రశ్నలు సామాజిక అంశాలు, సమస్యలు దృష్టిలో ఉంచుకొని రూపొందించాలి.
- ‘ప్రశంస, సున్నితత్వం’పై ప్రశ్నలు గుణం, ప్రేమ, దయ, మానవ, రాజ్యాంగ విలువలను పెంపొందించేలా ఇవ్వాలి.

# జవాబు పత్రాలు దిద్దడానికి సూచికలు

- జవాబులు ప్రశ్నకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలి.
- క్రమపద్ధతిలో సమాధానం ఉండాలి.
- విశ్లేషణాత్మకంగా ఉండాలి.

- సొంత వాక్యాలలో రాయబడి ఉండాలి. గైడ్లు, స్టడీ మెటీరియల్‌ల నుండి ఉన్నది ఉన్నట్లుగా రాయరాదు.
- సొంత ఆలోచనలను, అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి అవకాశం ఉండాలి.

# గ్రేడింగ్

| గ్రేడు | భాషా విషయాలలో మార్కులు (100) | భాషేతర విషయాలలో మార్కులు (50) | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|---|
| A1 | 91 నుండి 100 | 46 నుండి 50 | 10 |
| A2 | 81 నుండి 90 | 41 - 45 | 9 |
| B1 | 71 నుండి 80 | 36 - 40 | 8 |
| B2 | 61 నుండి 70 | 31 - 35 | 7 |
| C1 | 51 నుండి 60 | 26 - 30 | 6 |
| C2 | 41 నుండి 50 | 21 - 25 | 5 |
| D1 | 35 నుండి 40 | 18 - 20 | 4 |
| D2 | 0 నుండి 34 | 0 - 17 | 3 |

క్యుములేటివ్ గ్రేడ్ పాయింట్ల సగటును, సగటు గ్రేడు పాయింట్ల ఆధారంగ నిర్ధారిస్తారు.